క్లుప్తంగా

ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలి


ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ లక్ష్మీదేవి

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలని 17వ వార్డు కౌన్సిలర్ దొంతా లక్ష్మీదేవి అన్నారు. నగర పంచాయతీ పరిధి నల్లబండ బజారులో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు సూరేపల్లె రామకృష్ణ, మహేష్‌రెడ్డి, కన్న, హారూన్, నూర్‌బాషా పాల్గొన్నారు.

నర్సిరెడ్డిపల్లిలో వైఎస్సార్ సీపీ ప్రచారం


ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కంభం: మండలంలోని నర్సిరెడ్డిపల్లి పంచాయతీలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం అందరూ శ్రమించాలని సర్పంచ్ పిడతల సునీతారెడ్డి అన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రచారం చేశారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీపీ భర్త చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జింకా సరస్వతి, జింకా రాధిక, లక్ష్మీదేవి, మధు, నారాయణ, శేఖర్, చిన్న తిరుపతి, కోటయ్య, శ్రీరంగం, శ్రీనివాసులు, నారాయణ, పెద్దిరాజు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి


ప్రచారం చేస్తున్న సుబ్బారెడ్డి, నాయకులు

మార్కాపురం రూరల్: మార్కాపురం అసెంబ్లీకి, ఒంగోలు పార్లమెంట్‌కు వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఇడుపూరు సర్పంచ్ వెన్నా మహేశ్వరి సుబ్బారెడ్డి కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి నెలా 1న పింఛన్ రావాలన్నా, పాఠశాలలు అభివృద్ధి చెందలన్నా, పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందలన్నా జగనన్ననే సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సేవలో పంచాయతీ ఒప్పంద కార్మికుడు


టీడీపీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారంలో ఖాదర్ వలి

బేస్తవారిపేట: బేస్తవారిపేట పంచాయతీ కార్యాలయంలో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తున్న దూదేకుల ఖాదర్‌వలి టీడీపీ సేవలో మునిగితేలుతున్నాడు. సోమవారం బేస్తవారిపేటలో టీడీపీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి పర్యటనలో పాల్గొన్నాడు. టీడీపీ మాజీ సర్పంచ్ డి.మాబుతో కలిసి కుమారుడు ఖాదర్‌వలి టీడీపీ అభ్యర్థులకు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పంచాయతీ ఒప్పంద కార్మికుడిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రామచంద్రునిగా చెన్నకేశవుడు

మార్కాపురం టౌన్: శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారు శ్రీరామచంద్రుని అలంకారంలో హనుమంత వాహనంపై సోమవారం ఉదయం భక్తులకు దర్శనమిచ్చారు. చెన్నకేశవ స్వామివారికి పుష్పాలంకారం, అర్చన, నివేదన, మంగళ హారతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, అర్చక బృందం నిర్వహించిన అనంతరం స్వామి వారిని నాలుగు మాడవీధుల్లో నగరోత్సవం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలి రావడంతో ప్రధాన వీధులు ప్రజలు, భక్తులతో నిండిపోయాయి. స్వామివారి పల్లకి సేవలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ దంపతులతో పాటు పలువురు పాల్గొన్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించగా పలువురు ప్రముఖులు, అధికారులు, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా కోలాటం, నృత్యం, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

జనం మెచ్చిన నాయకుడు జగనన్న

- మంచి చేసే వారిని ఆశీర్వదించండి
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు


నాగంపల్లి ఎస్సీ కాలనీలో మాట్లాడుతున్న అన్నా, పక్కన జంకె

కొనకనమిట్ల: జనం మెచ్చిన నేత జగనన్నను మళ్లీ అశీర్వదించి మంచి మెజార్టీ స్థానాల్లో గెలిపిస్తే సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే వస్తాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు స్పష్టం చేశారు. మండలంలోని వింజవర్తిపాడు, నాగంపల్లి, ఎస్సీ కాలనీలు, సలనూతల, చినమన గుండం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో వారు మాట్లారు. ఆయా గ్రామాల్లో స్థానిక పార్టీ నేతలు వారికి ఘన స్వాగతం పలికి ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జంకె, అన్నా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందిందన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ రెండు టన్నెల్‌ను పూర్తి చేసి ఇటీవలే జాతికి అంకితం చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం నాయకులు గ్రామాల్లోకి వచ్చి తాము అధికారంలోకి వస్తే వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని అంటున్నారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పూర్తయిన ప్రాజెక్ట్‌ను మీరు ఇంకా చేసేదేముందని ప్రశ్నించారు. అబద్ధపు హామీలిస్తూ, కూటమి పేరుతో మోసగించేందుకు వచ్చే టీడీపీ నాయకులు చెప్పే మాటలను జనం నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఐదేళ్లుగా ప్రజల సంక్షేమం కోరి పని చేసిన మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని జంకె విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరూ ఆర్థికంగా లబ్ధి పొందారన్నారు. మీ కుటుంబంలో మంచి జరిగితేనే ఓటు వేయండని అడిగే దమ్మున్న నేత జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, ఆయన సారథ్యంలో గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నా హామీ ఇచ్చారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, యూత్ నాయకులు సైకం రమణారెడ్డి, కేసరి వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి మందలపు శ్రీనివాసుల రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మంచికల కోటేశ్వర రావు, మాజీ మండల పార్టీ కన్వీనర్ రాచమళ్ల వెంకటరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తాతిరెడ్డి చిన వెంకటరెడ్డి, విడగొట్టు అంజనీకుమారి, అంజయ్య, వడ్లమూడి మురళీకృష్ణ, పార్టీ నాయకులు దేవిరెడ్డి గోపాల్‌రెడి, తాతిరెడ్డి చలమారెడ్డి, పెద వెంకటరెడ్డి, అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బత్తుల పెదవెంకటేశ్వర్లు, టంగుటూరి వెంకటరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

బాబును నమ్మితే మోసపోతాం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

రాచర్ల: టీడీపీ అధినేత చంద్రబాబు మాయ మాటలు నమ్మితే మోసపోవాల్సి వస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడి మంచి చేసే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని, ఎన్నికల్లో ఆయన్ను మరోసారి గెలిపించుకొని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. మండలంలోని రంగారెడ్డిపల్లె నుంచి ఒద్దులవాగు పల్లె, యడవల్లి, గుడిమెట్ట, సోమిదేవిపల్లె, పాలక వీడు, కాలువపల్లె పంచాయతీల్లోని గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటి వద్దకు రావడం లేదన్నారు. ఏపీలో మాత్రమే చెంతకు ప్రభుత్వ పథకాలు, సేవలు వస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో ఇది సాధ్యమైందన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న తీసుకురావడంతో చంద్రబాబు ఓర్వలేకపోతున్నారన్నారు. పేదలకు మేలు జరిగితే ప్రతిపక్ష నేత జీర్ణించుకోలేరని, ఎలాగైనా అడ్డుకోవాలని కుట్రలు పన్నుతారని వివరించారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏ రోజూ పేదల ఆరోగ్యం, పిల్లల చదువును పట్టించుకోలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తార్వాతే పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందుతోందన్నారు. ఈ మంచి కొనసాగాలంటే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేపీ నాగార్జునరెడ్డి కోరారు. ఎంపీపీ షేక్ ఖాశింబీ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, మాజీ ఎమ్మెల్యే పిడతల రామ్‌భూపాల్‌రెడ్డి కుమారుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సత్యవోలు, ఒద్దులవాగుపల్లె, సోమిదేవిపల్లె, కాలువపల్లె సర్పంచ్‌లు బాలీశ్వరమ్మ, అన్నపురెడ్డి వెంకటరంగారెడ్డి, రేగలగడ్డ రామాదేవి, మీనిగ నారాయణమ్మ, యడవల్లి ఎంపీటీసీ భవనం ధనమ్మ, మాజీ సర్పంచ్‌లు పాలుగుళ్ల రంగస్వామిరెడ్డి, మదిరె చంద్రశేఖర్‌రెడ్డి, సూర పాండురంగారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, జేఏసీ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, రామాపురం సొసైటీ అధ్యక్షుడు మదిరె శ్రీరంగారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాలుగుళ్ల శివారెడ్డి, కె.పెద్దిరాజు, బాలారాజు, మోటాటి శ్రీనివాసరెడ్డి, రేగలగడ్డ వెంకటేశ్వర్లు, ఉడుయల సుధాకర్‌రెడ్డి, షేక్ మునాఫ్, సూర. స్వామిరంగారెడ్డి, బద్దెటి ప్రవీణ్‌కుమార్, సూర పాండురంగారెడ్డి, మదరె నెమలిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే రైతుల సంక్షేమం


ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ముండ్లపాడు పంచాయతీ వెంకటాపురం, వెంకటాపురం తండా, బురుజుపల్లె తండా గ్రామాల్లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగార్జున రెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు. జగనన్న ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాల గురించి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ఉయ్యాలవాడలో ఎంపీపీ కడప లక్ష్మి ఆధ్వర్యంలో రాత్రి ఇంటింటా ప్రచారం చేశారు. పాదలకుంటపల్లెలో వైఎస్సార్ సీపీ దళిత నాయకురాలు రాణి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కేపీ నాగార్జునరెడ్డి అక్కలు పద్మ, అరుణ, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బి.ఓబులరావు, కలువా సుబ్బారావు, రంగారెడ్డి పాల్గొన్నారు.

జంకెపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదు


మాట్లాడుతున్న గౌస్ మోహిద్దీన్

మార్కాపురం టౌన్: ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డిపై టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలా చేస్తే సహించేది లేదని వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జంకె డబ్బులు తీసుకుని అమ్ముడుపోయాడని కొందరు టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. గతంలోనే టీడీపీ నేతలు ఆయన్ను తమ పార్టీలో చేరితే కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పినా తిరస్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతూ పార్టీ అభివృద్ధి, అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నాడని, ఇలా చెడు ప్రచారం చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు గ్రహించి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు తమ వక్రబుద్ధిని మానుకుని వైఎస్సార్ సీపీ నేతలపై చేస్తున్న చెడు ప్రచారాన్ని ఆపాలన్నారు.

అన్నా, చెవిరెడ్డిని గెలిపించండి

- మార్కాపురం వార్డుల్లో కౌన్సిలర్‌ల ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి

మార్కాపురం: ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబును, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కౌన్సిలర్‌లు పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్‌లు డాక్టర్ కనకదుర్గ, బాలచెన్నమ్మ, ఎం.శ్రీనివాసలు, కొత్త కృష్ణ, డి.బాగ్యలక్ష్మి, సిరాజ్, జ్యోతి, దేవకరణమ్మ, ఫాతిమా, బుర్రి ఎల్లమ్మ, సుంకయ్య, హర్షిత, కరిముల్లా, రంగలక్ష్మమ్మ, సలీం, భాను, కె.రామలక్ష్మమ్మ, డి.ప్రసాద్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, చంద్రశేఖర్, నగేష్, కరీమూన్, కుర్షిద్, నాగఅరుణ, షెక్షావలి, కో ఆప్షన్ సభ్యులు అమీరుల్లా ఖాన్, వనజాక్షి తదితరులు ప్రచారంలో పాల్గొని వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్న నవరత్నాల పాంప్లెట్‌ను ఇంటింటికీ అందిస్తున్నారు. అమ్మఒడి, నాడు-నేడు, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, ఆసరా, చేయూత తదతర పథకాలన్నీ కొనసాగాలన్నా, ప్రతినెలా 1వ తేదీన వలంటీర్‌ల ద్వారా పింఛన్ అందలన్నా మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరుతున్నారు. పలువురు ఓటర్లు కౌన్సిలర్‌లు తమ ఇంటి వద్దకు ప్రచారంకు రాగానే సన్మానాలు చేస్తూ జగనన్నతో తాము పొందిన లబ్ధిని వివరిస్తున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తామంటూ చేబుతున్నారు. ప్రచారంలో ఆయా వార్డుల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, బొమ్మిరెడ్డి బాలకృష్ణారెడ్డి, డీవీఆర్, కాళ్ల ఆది, రామడుగు రమేష్ పాల్గొన్నారు.

16 మంది వలంటీర్ల రాజీనామా


కంభం: రాజీనామా లేఖలను ఎంపీడీఓకు అందిస్తున్న వలంటీర్లు


బేస్తవారిపేటలో రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

కంభం: మండలంలోని రావిపాడు సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 14 మంది వలంటీర్లు, హాజరత్‌గూడెం పంచాయతీలో పనిచేస్తున్న ఇద్దరు వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా తమ వలంటీర్ పోస్టులకు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు పేర్కొంటూ ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేశారు.

బేస్తవారిపేట: మండలంలోని సలకలవీడు, బేస్తవారిపేటకు చెందిన 12 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. సలకలవీడు సచివాలయం పరిధిలో ఆరుగురు, బేస్తవారిపేట సచివాలయం పరిధిలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ పార్వతికి అందచేశారు. ప్రతిపక్ష పార్టీలు తమ పట్ల అనుచితంగా వ్యవహరించడం వల్లే మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు ప్రకటించారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి


బాలయ్య మృతదేహం రోదిస్తున్న బంధువులు

కొమరోలు: వడదెబ్బ తగలడంతో ఉపాధి కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని నల్లగుంట్లలో సోమవారం జరిగింది. నల్లగుంట్ల గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనికి వెళ్లిన బాలయ్య (73) పని చేస్తూ అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికంగా ఉన్న వైద్యుడు అక్కడికి చేరుకుని బాలయ్యను పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు స్పష్టం చేశారు. బాలయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని స్థానికులు స్వగృహానికి చేర్చారు.

జగనన్న పాలనలో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం


ప్రచారంలో అన్నా అనూష, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

పొదిలి: రాష్ట్రంలో జగనన్న పాలనలో మహిళా సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యం వచ్చిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అనూష చెప్పారు. సోమవారం స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో ఆమె ప్రచారం చేశారు. అనూష మాట్లాడుతూ అమ్మఒడి, ఇంటి పట్టాలు మహిళల పేరున రిజిస్ట్రేషన్లు, ఆసరా, చేయూత, వడ్డీ లేని రుణాలు, పొదుపు గ్రూపుల రుణాల చెల్లింపులు పదవుల్లో రిజర్వేషన్లు తదితర పథకాలను అమలు చేయడం ద్వారా మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. దిశ యాప్‌ను అమలు చేయటం ద్వారా, మహిళలను ఆపదలో ఆదుకునేందుకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పలు చోట్ల పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళల ఆధ్వర్యంలో అనూష తదితరులకు ఘనంగా స్వాగతం పలికారు. హారతులిచ్చారు. మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు, దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, బచ్చలకూరపాడు సర్పంచ్ మెట్టు రమణమ్మ, ఎస్సీ సెల్ నాయకులు యేబు, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, కొత్తూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల ఖాతాలకే నగదు

కురిచేడు: మే నెల పింఛన్ లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకే 1వ తేదీన నగదు జమ చేస్తున్నట్లు ఎంపీడీఓ సీతారామయ్య తెలిపారు. మండలంలో మొత్తం 4,949 మందికి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వారిలో 3,860 మందికి వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాల నుంచి పింఛన్ నగదు తీసుకోవచ్చని తెలిపారు. బ్యాంకు ఖాతాలు సక్రమంగాలేని 1089 మందికి సచివాలయ సిబ్బంది మే 1,2 తేదీల్లో పింఛన్‌దారుల ఇళ్లకు తెచ్చి ఇస్తారని తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి


నియామక పత్రాలు అందుకుంటున్న కాశయ్య, తదితరులు

మార్కాపురం: బార్ అసోసియేషన్‌లోని న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన భూపని కాశయ్య, వై.అనిల్‌కుమార్ తెలిపారు. సోమవారం జరిగిన బార్ ఎన్నికల్లో న్యాయవాదులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు యూ.రవింద్రనాథ్, సంయుక్త కార్యదర్శిగా ఎస్‌కే కాశింవలి, కోశాధికారిగా స్టాలిన్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పి.రామచంద్ర, వెణుగోపాల్ వ్యవహరించారు.

ముగ్గురు నామినేషన్‌ల ఉపసంహరణ

గిద్దలూరు రూరల్: గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 24 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా అందులో ముగ్గురు సోమవారం తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఆర్వో డి.నాగజ్యోతి తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు ఈఎల్‌వీ సురేష్‌బాబు, అడపాల నాగమణి, ముస్లిం లీగ్ పార్టీ తరపున షేక్ మహబూబ్‌బాషాలు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు.

మార్కాపురంలో ఇద్దరు..

మార్కాపురం టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మార్కాపురం అసెంబ్లీ నియోజకర్గానికి నామినేషన్ వేసిన ఇద్దరు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నట్లు ఆర్వో రాహుల్ మీనా సోమవారం తెలిపారు. తిరుమలరెడ్డి సుబ్బలక్ష్మి, పాట్లూరి ఇస్మానియల్ తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. మిగిలిన అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

జాతీయ రహదారిపై టీడీపీ మీటింగ్


కంభం: దారిలేక కంభం బస్టాండ్ వైపు నిలిచిన వాహనాలు


హైవేపై నిర్వహిస్తున్న టీడీపీ సమావేశం

బేస్తవారిపేట: స్థానిక బస్టాండ్ ఆవరణలోని జాతీయ రహదారిపై టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బహిరంగ సమావేశం నిర్వహించారు. నేషనల్ హైవే కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. బస్టాండ్ ఆవరణలో సాయంత్రం వేళలో రద్దీ ఉంటుందని, జనాలు ఎక్కువ వచ్చారని చూపించేందుకు హైవే రోడ్డుపై మీటింగ్‌లు పెట్టారని పట్టణ వాసులు గుసగుసలాడుకుంటున్నారు.

కంభంలోనూ అంతే..

కంభం: తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం రాత్రి సభను జాతీయ రహదారిపై ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ స్థంభించిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి బేస్తవారిపేటలో సమావేశం అనంతరం కంభం బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై కందులాపురం సెంటర్‌లో సభను ఏర్పాటు చేయడంతో బస్సులు, లారీలు, ఆటోలు, ఇతర వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సభ ప్రారంభం కాకముందు నుంచే టీడీపీ నాయకులు హడావుడి చేస్తూ బాణసంచా కాలుస్తుండటంతో గంటకుపైగా వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ఓటు హక్కు విలువైంది

- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

మార్కాపురం టౌన్: ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సూచించారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహనలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై గడియారం స్తంభం సెంటర్‌కు చేరుకుంది. రాహుల్ మీనా ఓటర్లకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. ల్ డ్యాన్స్ గ్రూపు వారిచే డ్యాన్సు ద్వారా ప్రజలకు, మొట్ట మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే వారికి ఓటు గొప్పతనాన్ని, ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానం అర్థమయ్యే విధంగా వివరించారు. రంగ వల్లులు (ముగ్గులు) వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండల తహసీల్దార్‌లు, డీటీలు, స్వీప్ నోడల్ అధికారి ఎస్‌కే సుభానీ, సందీప్ పాల్గొన్నారు.